1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

ఎల్‌వోసీ అందచేత



నవతెలంగాణ- చండూరు

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మారగోని ఈశ్వరయ్య అంగడిపేట గ్రామానికి చెందిన పోస్టుమాన్ కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కిందపడి గాయపడ్డాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని సహకారంతో నిమ్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ ఖర్చు కోసం రూ.85000 ఎల్‌వోసీ చెక్కును కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ బాధితుడు చెన్నగొని శ్రీనివాసులుకి గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.

పెర్కకొండారం వాసి వీరభద్రంకు డాక్టరేట్

నవతెలంగాణ -శాలిగౌరారం



మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన భీమనబోయిన వీరభద్రం నకు న్యూఢిల్లీ లోని హెూఫ్ తీయలాజికల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ను ప్రదానం చేశారు.వీరభద్రం హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ లో మూడేండ్ల నుండి అమ్మ జ్యోతి అనాథాశ్రమాన్ని ఏర్పాటు చేసి నిత్యం సేవలందిస్తున్నాడు. సేవలను గుర్తించిన హెూఫ్ తియాలజీకల్ యూనివర్సిటీ వారు బుధవారం రాత్రి న్యూఢిల్లీ లో భీమనబోయిన వీరభద్రం కు డాక్టరేట్ అఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ను ప్రదానం చేశారు. వీరభద్రం సతీమణి పుష్ప పెర్కకొండారం ఎంపీటీసీగా పనిచేస్తుంది.

ధాన్యం కొనుగోలులో
రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- మద్దతు ధర కచ్చితంగా ఇవ్వాలి
- కలెక్టర్ హరిచందన

నవతెలంగాణ-మిర్యాలగూడ



ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మిల్లర్లకు సూచించారు. గురువారం వేములపల్లి మండలంలోని చెట్టి పాలెం శివారులో ఉన్న పద్మశ్రీ రైస్ మిల్లును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లులో ధాన్యం మరాడించే కెపాసిటీ, సీఎంఆర్ చెల్లింపు, ధాన్యం కొనుగోలు ఎలా చేస్తున్నారు... వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రైస్ మిల్లర్స్, ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాలకు వచ్చిన ధనాన్ని వచ్చిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. మిల్లర్లు సకాలంలో ధాన్యం దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 2,16,248 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 30,136 టన్నుల బియ్యం చెల్లించారని తెలిపారు. మిగిలిన 1,86,144 టన్నుల బియ్యం 86 రైస్ మిల్లుల నుండి రావాల్సి ఉన్నదని గడువు లోగా అంటే ఏప్రిల్ 30 లోగా చెల్లించాలన్నారు. ప్రతి రోజు నిర్దేశించిన ప్రకారం కాకుండా సిఎంఆర్ కేవలం 50శాతం మాత్రమే బియ్యం చెల్లిస్తున్నారని అలా కాకుండా 4 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రోక్రూట్‌మెంట్ పెట్టాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర గ్రేడ్ -1 ధాన్యానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183 ధర నిర్ణయించిదన్నారు. మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధర చెల్లింపులో హెచ్చుతగ్గులు ఉండకూడదని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశించారు. ధాన్యం నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వ గోదాములు ఉచితంగా ఇస్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చారని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఉచితంగా ఇచ్చే పరిస్థితి లేదని ధాన్యం నిల్వ చేసుకునేందుకు గాను అద్దె చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావు ఆర్డిఓ శ్రీనివాసరావు, మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్ ,అగ్రికల్చర్ ఏడీ నాగమణి తహసీల్దారులు హరిబాబు, ప్రమీల, శ్రీనివాస్ శర్మ, సివిల్ సప్లై డిటి షేక్ జావీద్ ఆర్ఐ సురేందర్ సింగ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాసు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవని ఎస్పీ చందనా దీప్తి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫొటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాద్యమా లను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



టెట్ దరఖాస్తు ఫీజులు తగ్గించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ డిమాండ్

నవతెలంగాణ- మిర్యాలగూడ

టెట్ దరఖాస్తు ఫీజుని తగ్గించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తావని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టేట్టు దరఖాస్తు ఫీజులు పెంచడం ఈ ప్రభుత్వానికి సరికాదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్ళీ ఈ ప్రభుత్వం చేయవద్దన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడిందని దానికి తగిన మూల్యం చెల్లించిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారం రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుతో యువతను ఆశల మత్తులో ఉంచిందని, ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిన వ్యవహరిస్తుందన్నారు. అనేక ఆశలతో నిరుద్యోగులు యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశారని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల విషయం మర్చిపోవద్దని సూచించారు. గతంలో టెట్ పరీక్షకు సంబంధించి 300 రూపాయలు ఉండేదని ఇప్పుడు దాన్ని ఒక పరీక్షకు ?1000 చేశారని రెండు పరీక్షలు కలిపి రూ 2000 అవుతుందని ఈ దరఖాస్తు ఫీజు కట్టడం నిరుద్యోగులకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దరఖాస్తు ఫీజులు గత ప్రభుత్వం కంటే తగ్గించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

4న మండల జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ - చండూరు

ఏప్రిల్ 4న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వి.ఎల్ అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం

- రెండు,మూడు రోజుల్లో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తా
- పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



అసెంబ్లీ ఎన్నికల్లో తనను నమ్మికొని తన వెంట నడుస్తున్న కార్యకర్తల అభీష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుని నిర్ణయం తీసుకుంటానని, రెండు,మూడు రోజుల్లో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఏఐఎఫ్‌బీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి రామరాజు యాదవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే రాజకీయ పరిణామాలు, నిర్ణయాలపై కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొని ప్రజల్లోకి వెళ్లి దాదాపు 30 వేలకు దగ్గరగా ఓట్లను సంపాదించి ప్రజల హృదయాలను గెలుచుకోవడం కార్యకర్తల ద్వారానే సాధ్యపడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ ఏ నిర్ణయం తీసుకున్న స్వాగతిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

30న మండల ప్రజా పరిషత్ సమావేశం

నవ తెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్ అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్వీ జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులు తగిన సమాచారంతో సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

వివాహేతర సంబంధం, అప్పు ఎగ్గొట్టాలనే కుట్రపూరిత ఉద్దేశంతోనే మహిళ హత్య

- ముగ్గుర్ని అరెస్టు చేసిన పోలీస్ లు
- వివరాలు వెల్లడించిన నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

వివాహేతర సంబంధం- అప్పు ఎగ్గొట్టాలని కుట్రపూరిత ఉద్దేశంతో మహిళను దారుణంగా హత్య చేసినట్లు నల్లగొండ డీఎస్పీకే శివరాం రెడ్డి తెలిపారు. ఈ కేసుల్లో ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 21 న రాత్రి నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మ (63) కనుబడుట లేదని మృతురాలి తమ్ముడు పందుల యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి పోలీసు స్టేషన్ నందు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 24న మృతురాలి శవం ఔరవాణి గ్రామ శివారులో గల నక్రేకంటి అచ్చయ్య యొక్క వ్యవసాయ భూమిలో నీరు లేని గూనల బావి లో శవం లభించింది. శవం తలకు బలమైన గాయం వుండడంతో మృతు రాలి మేనల్లుడు బంధువుల అనుమానం మేరకు సిలువేరు లక్ష్మయ్య ను విచారించారు. సదరు లక్ష్మయ్య మృతురాలి తో శారీరక సంబంధం కలిగియుండి, ఆమె వద్ద అప్పుగా రూపాయలు 1,50,000 తీసుకున్నాడు. ఆమె తరచుగా డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుండగా ఇస్తానని దాట వేసేవాడు. అదేవిదంగా మృతురాలి వద్ద అప్పు పొంది తిరిగి ఇవ్వలేని వారు నక్రేకంటి చంద్రమోహన్ తను కూడా మృతురాలితో గతం లో వివాహేతర సంబంధం కలిగివున్నాడు, తను కూడా మృతురాలి వద్ద 1,00,000 రూపాయలు అప్పు గా తీసుకున్నాడు. తననుకూడా మృతు రాలు పదే పదే తన డబ్బులు తనకు చెల్లించమని అడిగేది. నారబోయిన అంజయ్య గతంలో మృతురాలి వద్ద 40,000 వేలు రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించాడు. కానీ మృతురాలు చెల్లించలేదని అబద్దం ఆడి ప్రమాణం చేయగా , పెద్దమనుసులు చెప్పిన విధింగా మళ్ళీ 40,000 వేలు రూపాయలు చెల్లించాడు. అప్పటినుండి అంజయ్య మృతురాలి పై పగ పెంచుకున్నాడు. ఒకరోజు వీరందరూ ఒకదగ్గర కూడి మృతురాలిని ఎలాగైనా చంపాలని పదకం ప్రకారం తన వివాఏహతర ను అడ్డు పట్టుకొని మృతు రాలిని ఔరవాణి గ్రామ శివారులో గల నక్రేకంటి అచ్చయ్య బావి వద్దకు రప్పించుకున్నారు. కర్రలతో ముగ్గురు కొట్టి చంపి ఆమెపై నున్న బంగారం పూస్తేల తాడు లక్ష్మీదేవి బిల్లా మొత్తం తీసుకున్నారు. తరువాత దానిని అమ్ముకొని అందరూ పంచుకుందామనుకున్నారు. తదుపరి శవాన్ని నక్రేకంటి అచ్చయ్య నీరు లేని గూనల బావి లో పడవేసి సాక్ష్యాలు లేకుండా చేయుటకు ప్రయత్నించారు. నిందితుల నుండి బంగారు పుస్తెలతాడు మూడు కర్రలు, నేరస్తుని ఫోన్ యొక్క సిమ్ కార్డు బ్యాటరీ, మృతురాలి వద్ద అప్పుగా తీసుకున్న అప్పు ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పి చందనా దీప్తి పర్య వేక్షనలో శివరాం రెడ్డి, డిఎస్పి, అద్వర్యములో సీఐ కైగూరి నాగరాజు ఎస్సై యస్ అంతి రెడ్డి, నార్కెట్ పల్లి సిబ్బంది అంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రాము, మధు, కానిస్టేబుల్ శివ అండ్ గిరి, తిరుమలేష్ కేసు ను ఛేదించారు.

నాటకం సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తుంది

- స్త్రీలు కూడా నాటక సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు
- విద్యార్థులు సాహిత్యాన్ని అధ్యయనం చేసి సృజన శీలురుగా మారాలి
- కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు వంగరి త్రివేణి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నాటకం సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తుందని.. అలాంటి నాటక సాహిత్యం పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు వంగరి త్రివేణి అన్నారు. నాగార్జున భౌతిక కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నాటక సాహిత్యం సమావేశ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా గురువారం నిర్వహించిన రెండవరోజు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పురుషులే కాకుండా స్త్రీలు కూడా చాలామంది నాటకాలను రాసి నాటక సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని, విద్యార్థులు సాహిత్యాన్ని అధ్యయనం చేసి మరింత సృజన శీలురుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ సాహిత్యానికి అంతగా ఆదరణ కరువైందని, ఇప్పుడు స్వరాష్ట్రంలో తెలుగు సాహిత్యాన్ని ఆదరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలే కాకుండా పాలకులు కూడా తెలుగు సాహిత్యాన్ని, భాషను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రపంచ భాషల్లోనే ఒక ప్రధానమైన స్థానం ఉన్నదని, అటువంటి తెలుగు భాషా విశిష్టతను తెలియజేసేటువంటి అనేక సాహిత్య ప్రక్రియలు తెలుగులో వెలువడ్డాయని అటువంటి ప్రక్రియల్లో ఒకటైనటువంటి తెలుగు నాటక సాహిత్యం పైన ఈ రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించడం వల్ల అనేకమంది పత్ర సమర్పకులు పత్రాలను సమర్పించడం చాలా సంతోషంగా విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా నాటక రంగ పరిశోధకులు తాటికొండల నరసింహారావు, ఎన్వి రఘువీర్ ప్రతాప్,రంగస్థలం నటులు, కోమలి కళా సమితి అధ్యక్షులు బక్క పిచ్చయ్య, ఎమ్. ఎల్. నరసింహారావు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, అధ్యాపకులు డాక్టర్ ఎస్. దీపిక, డాక్టర్ వెల్దండి శ్రీధర్, జి. గోవర్ధనగిరి, ఎస్. ప్రభాకర్, డాక్టర్ టి. సైదులు, ఎం. లింగస్వామి, బి. రమ్య, డి. అంజయ్య, గ్రంథ పాలకులు డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, అధ్యాపకులు నాగుల వేణు, ప్రవీణ్ రెడ్డి, యాదగిరిరెడ్డి తోపాటు ఇతర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహోవేడుకల్లో శాసనమండలి చైర్మెన్

నవతెలంగాన- చిట్యాల టౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలో గురువారం పలు వివాహ శుభ కార్య వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలోగుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షుడుగా గాలి లింగయ్య

నవతెలంగాణ- చిట్యాల టౌన్



మున్సిపాలిటీకి చెందిన అడ్వకేట్ గాలి లింగయ్య రామన్నపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షునిగా గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి. శోభన్ బాబు వ్యవహరించారు. పట్టణానికి చెందిన అడ్వకేట్ నోముల స్వామి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ కు ఎన్నికయిన సభ్యులను పట్టణానికి చెందిన పలువురు అడ్వకేట్స్ అభినందించారు.



మంత్రి కోమటిరెడ్డిని కలిసిన రవీందర్

నవతెలంగాణ -నకిరేకల్

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ నల్లగొండలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా రూ.7కోట్లు మార్కెట్ ఫీజు బకాయిలు

- మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్

నవతెలంగాణ -మిర్యాలగూడ



నల్గొండ జిల్లా వ్యాప్తంగా 10 మార్కెట్ కమిటీలకు ఏడు కోట్లు మార్కెట్ ఫీజు బకాయి రావాల్సిందని మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని పది మార్కెట్లలో వానకాలం సీజన్ కు సంబంధించిన మార్కెట్ ఫీజు రావాల్సి ఉందని చెప్పారు. ఫీజు వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్లో మూడు లక్షల టన్నుల సన్నరకం ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేశారని చెప్పారు. దీనికి గాను ఆరు కోట్ల రూపాయలు మార్కెట్ ఫీజ్ వస్తుందన్నారు. జిల్లాలో 1010 దొడ్డు రకం ధాన్యాన్ని 370 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఐకేపీ 175 పీఏసీఎస్ 180 అగ్రికల్చర్ 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా గురువారం నల్గొండ లోని ఆర్జీలభావి వద్ద పిఏసిఎస్ ఖాజీ రామారాం వద్ద ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. గ్రేడ్ వన్ ధాన్యానికి 2203, సాధన రక్తం ధాన్యానికి 2183 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తేమ శాతం, తాలు, పొట్టు అధికంగా లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట స్థానిక మార్కెట్ అధికారి మధుబాబు తదితరులు ఉన్నారు

ఓటుహక్కు వినియోగించుకోవాలి: సీఐ

నవతెలంగాణ-గరిడేపల్లి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ జీ. చరమందరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని గరిడేపల్లి రానియిగూడెం వెలిదండ కొత్తగూడెం పొనుగోడు గ్రామాలలో పోలీస్, పారామిలటరీ దళాలతో కవాతు నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వేసినపుడే నిజమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకొని చైతన్యంతో దానిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈటె సైదులు ఎస్సై నరేష్, పారామిలటరీ సిబ్బంది, స్థానిక పోలీసులు ఉన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

నవతెలంగాణ-మునగాల

మండలంలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి శిరీష ఆదేశించారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి ఎద్దడిని తీర్చేందుకు మరమ్మతుల కోసం మంజూరి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ, సమయపాలన పాటించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఎంపిఓ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- రైతులు, నిర్వాహకులకు అవగాహన కల్పించండి
- అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో గురువారం ఆయా శాఖల అధికారులు , పిఎసిఎస్ చైర్మన్లు, సీఈఓలు, ఐకెపి అధికారులు, సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుగా ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రతి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆదేశించారు. యాసంగిలో 3.82.545 విస్తీర్ణంలో వరి పండించారని, 8.62,617 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. వీటిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 63 కేంద్రాలు, ఐకెపి ద్వారా 158, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధర చెల్లించనున్నట్టు తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు, ధాన్యం శుద్ధి యంత్రాలు, టార్పాలిన్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంట వెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చుకోవలని అన్నారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో ప్రారంభోత్సవాలు చేయించకూడదని, అధికారులు ప్రారంభించుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాల వద్ద ఫ్లెక్సీలలో కూడా ప్రజా ప్రతినిధుల ఫోటోలు ఉండకూడదని, కేవలం రైతులకు ఉపయోగపడే సూచనలు మాత్రమే ముద్రించాలని తెలిపారు. అన్ని మిల్లులకు ట్యాగింగ్ విధంగా ధాన్యం పంపాలని మిల్లర్లు ఎక్కడ రైతులను ఇబ్బంది పెట్టోద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, డిఎస్ఓ మోహన్ బాబు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిసిఓ పద్మ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, ఆర్డిఓ లు సూర్యనారాయణ, వేణు మదవ్ , డిఎంఓ శర్మ, ఆర్టిఓ సురేష్ రెడ్డి, డీఎస్ఓ డీఎం సిఎస్. రాములు, తహశీల్దార్లు, వివిధ మిల్లుల యజమాన్యులు, ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులతోనే సంఘాల అభివృద్ధి



నవతెలంగాణ-చిలుకూరు

రైతులతోనే సహకార సంఘాలు అభివృద్ధిలో కొనసాగుతాయని బేతవోలు సహకార సంఘం చైర్మెన్ భాష్యం సైదులు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు సహకార సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ముందుగా బేతవోలు సహకార సంఘం సీఈవో పాషా సంఘం యొక్క లాభాల నష్టాలను రైతులకు చదివి వినిపించారు. అనంతరం బేతవోలు మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య మాట్లాడారు. నాబార్డ్ నుండి జెర్రిపోతుల గూడెం గ్రామంలో రైతుల సౌకర్యార్థం కోసం ఎరువుల గోదామును నిర్మించాలని 16 లక్షల నిధులు మంజూరు కాగా సంఘంలో జరుగుతున్న చిన్న చిన్న కారణాల వలన నిధులు వెనక్కి పోవడం జరిగినదన్నారు. ప్రస్తుతం బేతవోలులో ఉన్న సంఘం పాత బిల్డింగు నెర్రెలు భారీ వర్షాలు వస్తే కురవడంతో నూతన బిల్డింగును నిర్మాణం చేయాలని సంఘం చైర్మన్‌కు తెలియజేయగా చైర్మన్ వెంటనే సంఘ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేస్తామన్నారు. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ చంద్రకళ నాగయ్య కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సహకారంతో బిల్డింగు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చందా శ్రీనివాస్ పండ్ల శ్రీనివాస్ తాళ్లూరి ప్రసాదు అనంత ప్రమీల సారెడ్డి శ్రీనివాసరెడ్డి కాంపాటి గంగయ్య కుమ్మరి మరియమ్మ పాయలి కృష్ణయ్య బెజవాడ బాలకోటి సంఘ సిబ్బంది ఎస్ డి నజీర్ బత్తిని కన్నయ్య ఎండి వాజిద్ అలీ గునుగుంట్ల నాగరాజు బాలేబోయిన విజయ్ బత్తిని శ్రీను రైతులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంలను ఆక్రమించుకున్న లబ్దిదారులు



నవతెలంగాణ-పెన్ పహాడ్

డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇప్పటికీ లబ్దిదారులకు అందించక పోవడంతో.. వాటి కోసం సంవత్సరాలుగా వేచి చూస్తున్న కొంతమంది లబ్దిదారులను వాటని నేరుగా ఆక్రమించుకున్నారు. ఈ క్రమంలోనే సంవత్సరాలుగా వేచి చూస్తున్న లబ్దిదారులు ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ కష్టాలు పడుతున్నామని లబ్దిదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే తమకు అలాట్ అయిన 125 డబుల్ బెడ్రూం ఇండ్లను ఇప్పటికీ ఇవ్వకపోవడంతో లబ్దిదారులు ఆక్రమించుకున్న ఘటన మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామంలోని అర్హులకు కొద్దికాలం క్రితం డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించారు. కానీ ఇప్పటివరకు వాటిని లబ్దిదారులకు అప్పగించకపోవడంతో నేరుగా లబ్దిదారులే తాళాలు పగులగొట్టి గృహప్రవేశాలు చేశారు. ఎలాంటి ప్రారంభోత్సవాలు లేకుండా హంగూఆర్భాటాలు లేకుండా కొత్త ఇండ్లలోకి వెళ్లి పాలు పొంగించారు. గుడిసెలు వేసుకుని, అద్దె ఇళ్లలో జీవిస్తున్న తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అందుకే ఇళ్లను ఆక్రమించుకున్నామని చెబుతున్నారు. కాగా లబ్ధిదారులకు సీపీఐ(ఎం) తరపున ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, ప్రజాసంఘాల నాయకులు మడ్డి అంజిబాబు సంఘీభావం తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్దిదారులు ఆక్రమించుకున్న విషయం తెలుసుకున్న ఆర్ఐ సుందరి మట్టయ్య గ్రామానికి చేరుకుని ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకోకూడదని గ్రామ ప్రజలకు చెప్పినా పట్టించుకోక పోవడంతో సదరు అధికారి వెనుదిరిగారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీమన్నా రాయణ కాలనీలో పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయ శిలాన్యాసము శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేళ్లచెరువు కోటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు, మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉండ్రు గొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- చివ్వేంల



మండల పరిధిలోని ఉండ్రు గొండ గుట్టలలో కొలువైఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరగనున్న వేడుకలలో భాగంగా రెండవ రోజు శ్రీమాన్ అరవింద చార్యులు, సుబ్రహ్మణ్య చార్యులు, శ్రీమాన్ కృష్ణమాచార్యులు చే స్వస్తివచనం, విన్నపాలు, బాల భోగం, తీర్థ గోష్టి, నిత్య హోమం, శ్రీ సుదర్శన నరసింహ హోమం, స్వామి వారి కళ్యాణం, కన్నుల పండుగగా నిర్వహించారు. రెండోరోజు భక్తులు ఉమ్మడి జిల్లా నుంచి కాకుండా హైదరాబాద్, గుంటూరు, మహబూబాబాద్, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చకిలం కృష్ణకుమార్, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రామయ్య, బంధకవి కృష్ణమోహన్, మురళి కృష్ణ, శ్రీరాములు, శంకరాచారి, నరసయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికలు

- బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎస్ఆర్‌కె మూర్తి



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా గురువారం ముగిసాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి (ఎస్ఆర్‌కె మూర్తి) ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన 59 ఓట్ల మెజారిటీతో నాళం రాజన్నపై విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లు పోల్ కాగా అందులో ఒక ఓటు చెల్లలేదు. ఎస్ ఆర్ కె మూర్తి కి 82 ఓట్లు రాగా రాజన్నకు 23 వోట్లు వచ్చాయి. అదే విధంగా క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత 18 ఓట్ల మెజారిటీతో, 1వ కార్యవర్గ సభ్యుడుగా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వెజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావు లు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎస్ఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సరికొండ హనుమంత్ రాజు, కోశాధికారిగా కోదూరు వెంకటేశ్వర రావు, గ్రంధాలయ కార్యదర్శిగా మందా వెంకటేశ్వర్లు, క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, షేక్ నాగుల పాషాలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దేవబత్తిని నాగార్జున రావు, మేకల వెంకట్రావు, ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వర రావు, రామిశెట్టి రామకృష్ణ, పగడాల రామచంద్రా రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర రావు, సాధు శరత్ బాబు, ఈడుల కృష్ణయ్య, గాలి శ్రీనివాస్ నాయుడులు తమ అభినందనలు తెలిపారు.

సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూకల సుదర్శన్ రెడ్డి

- ప్రధాన కార్యదర్శి గా డి.మల్లయ్య ఎన్నిక



నవ తెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నూకల సుదర్శన్ రెడ్డి ఎన్నిక అయ్యారు. గురువారం స్థానిక సూర్యాపేట బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికలు హెూరా హూరిగా జరిగాయి. ఇద్దరి మధ్య హెూరాహెూరి గా జరిగిన పోటీ లో న్యాయవాది జటంగి వెంకటేశ్వర్లు పై 24 ఓట్లు అధిక్యం పై నూకల సుదర్శన్ రెడ్డి గెలుపొందరు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎం ఎస్ వరప్రసాద్ కు 120 ఓట్లు రాగ సమీప అభ్యర్థి మురళి కి 51 ఓట్లు రాగ 69 మెజారిటీ తో వరప్రసాద్ గెలిచారు. ప్రధాన కార్యదర్శి గా డి.మల్లయ్య గెలుపొందారు. సంయక్త కార్యదర్శి గా పి. వాణి (ఏకగ్రీవం)కోశాధికారి గా డి. వీరేష్ కుమార్ (ఏకగ్రీవం)గ్రంధాలయ కార్యదర్శి గా మొహమ్మద్ అబద్దుల్ లతీఫ్, క్రీడలు, సంస్కృతిక కార్యదర్శిగా జె. చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులు గా చంద్రమౌళి, సుంకర రవి, డి. వెంకట్ రెడ్డి,కె. వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు. సూర్యాపేట బార్ సోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూకల సుదర్శన్ రెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, పోలబోయిన నరసయ్య యాదవ్, ఇతర న్యాయవాదులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్, సాయి నేత, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా జి. శ్రీనివాస్ వ్యవహరించారు.



బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మురిగిపోయినట్టే

- మీడియా సమావేశంలో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-రాజాపేట

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖాళీ కుండలతో అభివృద్ధి చేయలేమన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి ప్రజలు మోసపోవద్దని, టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మురికిపోయినట్లేనని గత మోడీ ప్రభుత్వ హయాంలో భువనగిరి పార్లమెంటుకు ఎంపీగా ఉండి ?9,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన బిజెపి పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని మూడోసారి ముచ్చటగా మోదీని ప్రధానిని చేసుకునే అదృష్ట కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఓటర్లు తమ వంతు బాధ్యత నెరవేర్చి భాగస్వామ్యం కావాలని బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. గురువారం రాజాపేట లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మొదటిసారిగా రాజాపేట లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు భువనగిరి అభివృద్ధికి జరిగే ఎన్నికలని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి భువనగిరి ఎంపీగా బిజెపి అభ్యర్థి నైనా తనను గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని గెలుపు అందుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ ఎం టి లేని గ్యారెంటీలను అమలు చేయకపోగా వందరోజుల సమయం పూర్తి అయిన తర్వాత ఖాళీ కుండలు ఉండగా అభివృద్ధి సాధ్యం కాదని చేతులెత్తేయడం న్యాయం కాదన్నారు. రెండోసారి కాంగ్రెస్ మాటలకు ప్రజలు మోసపోయే పరిస్థితిలో లేరని కష్టాలు కొని తెచ్చుకోరని చెప్పారు. ప్రస్తుతం 20% పంటలు ఎండిపోగా తాగునీటి సమస్య నిరుద్యోగ భృతి లేకపోవడం కూలీలకు రూ.12,000 మహిళలకు 2500 లాంటి అనేక హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపికి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాసులు, మేకల రమేష్, నరేష్, దిద్ది సత్యనారాయణ, బూరుగు శేఖర్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాసులు, గణేష్ నాయక్, రంగ నరేష్ తదితరులున్నారు. అనంతరం చింతల కోటయ్య కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి తల్లి దశదిన కర్మ సంతాప కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ -మోతే

గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కటికము శ్రీను రోజువారీగా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారీ కిందపడ్డాడు. అతనికి తీవ్రగాయాలు కావడంతో ఖమ్మంలో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఎలుగూరు గోవిందు మడ్డి అంజిబాబు సందర్శించి పలకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాధితునికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బోడపట్ల జయమ్మ జిల్లా సహాయ కార్యదర్శి టి రమేష్ మండల కార్యదర్శి గట్టుపల్లి నాగమల్లయ్య అంబాల వీరస్వామి కటికము వెంకటేష్ పాల్గొన్నారు.

వైన్స్‌లో నగదు చోరీ

నవతెలంగాణ-మునగాల

మండలంలోని బరకత్ గూడెం గ్రామంలోని శ్రీలక్ష్మీ గణపతి వైన్స్‌లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గురువారం ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్‌పై కప్పు రేకులను పగులగొట్టి గదిలోకి ప్రవేశిం చినట్లు తెలిపారు. బీరువాలో దాచిన 75వేలు అపహరించుకు పోయినట్లు తెలిపారు. వైన్స్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా కుప్పిరెడ్డిగూడెంలో బేతెస్థ ప్రార్థన మందిరం 14 వ వార్షికోత్సవం

- వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్‌కరుణ శ్రీ



నవతెలంగాణ- సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు,కుప్పిరెడ్డిగూడెం నందు బేతెస్థ ప్రార్థన మందిరం 14 వ వార్షికోత్సవం పాస్టర్ సిరిపంగి జార్జి - నవనీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు బేతెస్థ మినిస్ట్రీస్-సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ, పాస్టర్ జైపాల్ - గుంటూరు పాల్గొని దైవసందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్.మోజెస్ పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు చెప్పారు.అనంతరం 200 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,సూర్యాపేట నియోజకవర్గం పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,చివ్వేంల మండలం అధ్యక్షులు పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్,సూర్యాపేట రూరల్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్పుల క్రిష్టఫర్,ఆర్కెస్ట్ర పాస్టర్ కొమ్ము హెూసన్నా, పాస్టర్ చిలుముల జార్జి ,పాస్టర్ మామిడి క్రిష్టఫర్,పాస్టర్ అబ్రాహాము,రెవ. డా.పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్ , పాస్టర్ సిరిపంగి సిమోన్, పాల్వాయి అజయ్, డాక్టర్ రాజేష్, పేతురు, ఆదిమల్ల విజయ్, ఏలీయా,పాస్టర్ బొల్లెద్దు మోషే, పాస్టర్ బక్క జగన్,సిరిపంగి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఇటీవల మార్చి 21వ తేదీన ఎన్నిక కాబడిన హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముందు సమావేశమైన న్యాయవాదులు ప్రోటెం స్పీకర్‌గా సీనియర్ న్యాయవాది కాలువ శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఆయన నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా సాముల రామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య సంయుక్త కార్యదర్శిగా భూక్య నగేష్ రాథోడ్ కానూరి ప్రదీప్తి గ్రంధాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోత్ వెంకటేష్ నాయక్ కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి కమతం నాగార్జున షే క్ సైదా హుస్సేన్ గొట్టే ప్రశాంత్ తండు హరికృష్ణ రామినేని వెంకటేశులు ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికల అధికారిగా మంత్రి ప్రగాఢ సుందర రాఘవరావు సహాయ ఎన్నికల అధికారిగా వట్టికూటి అంజయ్య ఎన్నిక కాబడిన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గం ను న్యాయవాదులు పట్టణ ప్రముఖులు సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ నునూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలవగా కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు తమ వంతు సహకరించాలన్నారు అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు కోశాధికారిగా బానోత్ సురేష్ అందుబాటులో లేకపోవడంతో ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు వారిచేత మరో రోజు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి సన్మానించారు.

రామచంద్రరెడ్డి మృతి తీరని లోటు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నారాయణ రామచంద్రారెడ్డి మరణం అతని కుటుంబానికి తీరని లోటని జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. మండల పరిధిలోని పొట్లపహడు గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమంలో పనిచేసి బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలనే నినాదంతో రామచంద్రారెడ్డి అనేకమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సిఆర్పిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గుద్దేటి వెంకన్న, సిఆర్పిఎఫ్ మండల కన్వీనర్ వరకాల అంజయ్య, సీనియర్ సిటిజన్ మండల ఉపాధ్యక్షులు గజ్జెల ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రావు, మామిడి మైసయ్య, ఒగ్గు సోమన్న, నాయకులు సుధీర్ రెడ్డి, సుదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జగన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి మ్యాట్‌లు అందజేత



నవతెలంగాణ రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామ శివాలయంలో భక్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన దొమ్మాటి లింగారెడ్డి సంధ్య దంపతులు రూ.20 వేల విలువైన మ్యాట్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ వేసవికాలం అయినందున శివాలయానికి వచ్చే భక్తులు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న సమయంలో కాళ్ల కాలి తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించి మ్యాట్‌లను అందజేశానని ఆయన తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం సత్తయ్య, సభ్యులు గంజి రంగయ్య, తాటిపాముల స్వామి, పోచబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్, ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణములో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు విమ్యాట్రిక్స్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంల జిల్లా ప్రజా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి గురువారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య, బిఆర్ఎస్ నాయకులు రమేష్, యాట కుమార్, సురేష్, సుభాష్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

- కలెక్టరు హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా స్వీప్ అవగాహనా ప్రచార కార్యక్రమాలలో భాగంగా దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్స్‌తో జరిగిన అవగాహనా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఒక పండుగ లాంటిదన్నారు. అలాంటి పండుగలో మనమందరం భాగస్వామ్యులై అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. దేశవ్యాప్త పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మన రాష్ట్రంలో నాలుగవ విడుత క్రింద వచ్చే మే నెల 13 వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో ర్యాంపుల వసతి కల్పించిందని, వాలంటీర్ల ఏర్పాటుతో వీల్ చైర్ వసతి కల్పించి ఓటింగ్ ఏర్పాట్లు చేసిందని, ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు హొమ్ ఓటింగ్



అవకాశం కల్పించిందన్నారు. ,ఇంటి వద్ద నుండే ఓటు వేయాలకునే వారు ఫామ్ 12-డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా కూడా ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అలాగే పోలింగ్ రోజున చూపులేని దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఫామ్ 14-ఏ ద్వారా సహాయకునితో ఓటింగ్ అవకాశం కల్పిస్తారని, దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు ఉంటుందని తెలియచేస్తూ ఎలక్షన్ కమిషన్ అందించే అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షా లోమ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగస్వామ్యం కావాలని, తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించే క్రమంలో ఎన్నికల కమీషన్ సి -విజిల్ యాప్ ప్రవేశపెట్టిందని, ఎన్నికలలో ఎక్కడైనా నిబంధనలను అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని కోరారు. వంద నిమిషాలలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల ఫిర్యాదులకు 1950 నెంబరుకు చేయవచ్చని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడంలో ఓటింగ్ ప్రక్రియ ఒకభాగమన్నారు. మన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందంటే అందుకు కారణం ఎన్నికల విధానమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా అమలవుతున్నదన్నారు.. ప్రజాస్వామ్య పునాదులు బలంగా ఉన్నాయని, అందరూ స్ఫూర్తివంతంగా ఓటింగులో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, ఇన్చార్జీ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి చంద్రకళ, సిడిపిఓలు స్వరాజ్యం, శైలజ, సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య, జిల్లా దివ్యాంగుల సంక్షేమ కమిటీ మెంబర్స్ ప్రకాశ్, నర్సింహులు, సీనియర్ సిటిజేన్స్, దివ్యాంగులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైయినేజీ లీకేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ 10 వార్డులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ లీకేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం అన్నారు. సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేసి మురికి కాలువలు శిథిలావస్థకు చేరాయని పూడిక సరిగా తీయకపోవడం వలన కాలువలోని నీరు ఇళ్లలోకి వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. 3 సంవత్సరాల క్రితం నిర్మించిన మురుగు కాలువలు కూలిపోవడం వలన నీరు ప్రవహించలేని పరిస్థితులు వచ్చాయన్నారు. మురికి కాలువ నిర్మించినప్పటికీ మిగతా కాలువలతో లెవెల్ పరిశీలన చెయ్యకపోవడం వలన ప్రమాద కాలువగా ఉన్న ఈ కాలువ చుట్టూ ఉన్నటువంటి మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముక్కర్ల పున్నమ్మ భైరబోయిన మమత గుండోజి పద్మ ముక్కెర్ల హేమలత ముక్కర్ల సునీత సాదం భాస్కర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పరమేష్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ నూతనకమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీలో ప్రధాన పోస్టులన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించగా ఈ ఎన్నికల్లో తాడూరు పరమేశ్‌కు 27 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి అభ్యర్థి గంగదేవి రవీందర్‌కు 12 ఓట్లు వచ్చాయి. దీంతో 15 ఓట్ల మెజార్టీతో తాడూరు పరమేశ్ గెలుపొందారని ఎన్నికల అధికారులు కానుగు వెంకటయ్య రాధాకృష్ణ, శంకరయ్యలు ప్రకటించారు. ఈ సందర్భంగా పరమేశ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తోటి అడ్వకేట్లందరికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.



బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎంఎ మజీద్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంఎ మజీద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కేమ రామ్ దాసు, సహాయ కార్యదర్శిగా దంతూరి సత్తయ్య, లైబ్రరీ, కల్చరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్, కోశాధికారిగా మామిడి వెంకట్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి దినేష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పంతంగి శోభన్ బాబు పేర్కొన్నారు. నూతన కమిటీని న్యాయవాదులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు జినుకల ప్రభాకర్, నకరికంటి మొగులయ్య, బర్ల డేవిడ్ తదితరులు ఉన్నారు.

రుణమాఫీ కోసం రైతాంగం ఎదురుచూపు

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, రుణమాఫీ కోసం రైతాంగం ఎదురుచూస్తోందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి ఏకకాలంలో రుణమాఫీని చేస్తామని చెప్పి ఏకంగా ఐదేళ్లపాటు సాగదీస్తూ రైతులకు అన్యాయం చేసిందన్నారు. మాట తప్పడంతో గత ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలు అధికారంలోకి తీసుకోవచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి గత ప్రభుత్వం ఏ విధంగా అయితే రైతుబంధు ఇచ్చిందో అదే విధంగా ఈ పంట కొనసాగిస్తామని చెప్పి ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు పూర్తిగా ఇవ్వాలని అన్నారు. రైతు రుణమాఫీ ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వదిలేశారు ఇప్పుడు ఎలక్షన్ కోడ్ పేరుతో రైతుబంధును రైతు రుణమాఫీని ఆపడం సరికాదని వెంటనే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతాంగానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీని రుణమాఫీ ఏకకాలంలోనే మాఫీ చేయాలని రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలో జామ చేస్తా అని తేదీలు ప్రకటించి అందరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఇంతవరకు చేయకుండా తేదీలకే పరిమితం చేస్తున్నారని అన్నారు వెంటనే రైతు ఖాతాలో రైతుబంధు డబ్బులను జామచేయాలని లేకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్తారని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి రైతాంగానికి నష్టం చేసే రైతు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ వ్యవసాయాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పజెప్పే పనిలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని రైతాంగం పెద్ద ఎత్తున ఢిల్లీని చుట్టుముట్టి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను బిల్లు ఆమోదం జరపకుండా పోరాటాలు నిర్వహించారని ఆ పోరాట ఫలితంగానే బిల్లు ఆమోదం చెందలేదని మళ్లీ బిజెపి ఓట్లు వేస్తే ఉన్న భూములను రైతాంగాన్ని కార్మికులను కర్షకులను మొత్తం పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టి దేశాన్ని మొత్తం అమ్ముకుంటుందని అన్నారు అందుకనే రానున్న ఎన్నికల్లో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలను ఓటుతో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారుఈ సమావేశంలో నాయకులు లింగారెడ్డి విష్ణు మధు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్‌గా సుగుణ

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా మొదటి సంఘ బంధం అధ్యక్షురాలు సంగు సుగుణను నియమించి నియామక పత్రాన్ని గురువారం సుగుణకు వెలుగు ఏపీఎ పకీరయ్య అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్‌గా ఎన్నికైన సుగుణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుగుణను మహిళా సంఘం నాయకురాలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోలిపురం అరుణ, పాశం వినోద, తవిటి పద్మ ,బండారి బాలమణి, లోడి రోహిణి, కోల స్వరూప, యాదలక్ష్మి, పోలపాక సుశీల, అమృత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-బీబీనగర్



యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన మిర్యాల చంద్రమ్మ కుమారుడు మిరియాల నరసింహ(26) వ్యక్తిగత కారణాల వలన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు మండల కేంద్రంలోని పంచముఖి వెంచర్లో విద్యుత్ హై టెన్షన్ టవర్‌కి తాడుతో ఉరి వేసుకుని ఉండగా స్థానికులు గమనించి పోలీసులు తెలపడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను వంద రోజులలో అమలుచేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ కండువాకప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ లోడి నాగమ్మ ఐలయ్య గౌడ్ దంపతుల కుమారుడు రాజు సాత్విక వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తవిటి వెంకటేశ్వర్లు, లక్ష్మీ, కోరే చంద్రయ్య, మల్లు శ్రీశైలం, బండ సత్తయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ నాయకులు దొందరబోయిన నవ్య భాస్కర్, కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, పోతగాని మల్లేశం, కట్టే కోల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో అక్రమ ఇసుక అక్రమ రవాణాని ఆపి భూగర్భ జలాలు కాపాడాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో నాటి నుంచి నేటి వరకు ఆలేరు నియోజకవర్గాన్ని ఏలిన ఎమ్మెల్యేలు మంత్రులు ఆలేరు ప్రాంతానికి సాగునీరు తెచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వాల కాసుల కక్కుర్తికి, ఆలేరు పెద్ద వాగు నుండి హైదరాబాద్ నగరానికి ఇసుకను తరలించి ఎడారిగా మార్చారని పేర్కొన్నారు. కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఆలేరులో ఏర్పడిన ఇసుకను ఎత్తేచ్చుగా రాత్రనక పగలనక ఇష్టానుసారంగా అక్రమంగా తోడుతూ భూగర్భ జలాలు అడుగంటేలా చేస్తున్నారని చెప్పారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారికి కొందరు ప్రభుత్వ అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ, కొందరు రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ ఇసుక రావణాదారులు మూడు పువ్వులు ఆరుకాయలుగా వాగునులూటీ చేస్తున్నరని అన్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా పై గతంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన గాని పట్టించుకోలేదని వాపోయారు. ఇకనైనా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించకపోతే స్థానిక రైతులతో జిల్లా రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు నంద గంగేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, ప్రధాన కార్యదర్శులు కళ్లెం రాజు, వద్దేమాన్ నరేందర్, మునిగంటి సదానందం, చింతకింది భాస్కర్ పాల్గొన్నారు.



ఓటర్ అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-బీబీనగర్

ఓటర్ అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్‌డిఓ ఆదేశాలు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలతో కలిసి మనవహారంగా ఎర్పడి ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం క్రమబద్ధమైన ఓటర్ల విద్య తోపాటు ఎన్నికల భాగస్వామ్యం నిర్వహణపై అవగాహన కల్పించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సిసి శ్రీలత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఎంపీపీ జ్యోతి రాజీనామా

- తన ఇష్ట పూర్తిగా రాజీనామా చేస్తున్నానని లేఖలో వెల్లడి
- వెంటనే ఆమోదించిన జడ్పీ సీఈవో

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం తన ఎంపీపీ పదవికి గురువారం రాజీనామా చేస్తూ లేఖను జడ్పీ సీఈఓకు భువనగిరిలోని ఆయన కార్యాలయంలో మిగతా నలుగురు ఎంపీటీసీలతో కలిసి అందజేశారు. కొన్ని అనివార్య కారణాలవల్ల, తన ఇష్ట పూర్తిగా ఎవరి ఒత్తిడి లేకుండా రాయించి సంతకం చేసి పదవికి రాజీనామా చేసినట్లు ఆమె లేఖలో పేర్కొన్నారు. రాజీనామా లేఖను ఆమోదిస్తూ జడ్పీ సీఈవో ఆర్డర్ లో పేర్కొన్నారు.

ఈ నెల 30న అవిశ్వాసం..

ఈనెల 30న స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి పై 10 మంది ఎంపీటీసీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం లేఖ మేరకు జిల్లా అధికారులు అవిశ్వాస సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఈ మేరకు ఎంపీటీసీలకు లేఖలు పంపారు. 30న ఎంపీపీ జ్యోతి అవిశ్వాస సభను ఎదుర్కోవాల్సిన నేపథ్యంలో రాజీనామా చేయడం కోసమెరుపు.

ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు: ఎంపీపీ జ్యోతి

మండల ప్రజా పరిషత్ చైర్మెన్‌గా నాలుగున్నర సంవత్సరాలు



మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో తన వంతు కృషిగా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేశానని, మొన్న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో అధికార పార్టీ ఎంపీటీసీలు తనపై దుష్ప్రచారం చేసి ఒక బీసీ మహిళ అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఎగతాళి చేశారన్నారు. కొన్ని పార్టీల నాయకులకు మింగుడు పడక అధికార దాహంతో తమ పార్టీ ఎంపీటీసీలను అధికార పార్టీ వాళ్లు గుంజుకొని తమపై అవిశ్వాసం పెట్టడం జరిగిందన్నారు. ఈ మూడు నెలల్లో ఒక పదవి కాంక్షతో నన్ను ఎన్నో విధాలుగా మహిళా అని చూడకుండా సర్వసభ్య సమావేశంలో అవహేళన చేశారని ఆరోపించారు. తాను ఎన్నో ఇబ్బందులకు గురై రాజీనామా చేసినట్టు తెలిపారు.

ఆత్మహత్య కారకులకు 3ఏండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-వలిగొండరూరల్

వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నలుగురి వ్యక్తులకు భువనగిరి అదనపు సహాయ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి 3 సంవత్సరాల జైలు శిక్షను బుధవారం విధించారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో 2018 సంవత్సరంలో భార్యను కాపురానికి పంపకుండా భార్య తల్లి దండ్రులు, భార్యతమ్ముడు పెడుతున్న వేధింపులను తట్టుకోలేక భర్త ఆత్మహత్య చేసుకున్న కేసులో డింగరి శేషాచార్యులు, డింగరి శ్రీదేవి, డింగరి ఫణికుమార్, కారంపూడి రోజ లను దోషులుగా తేల్చిన న్యాయమూర్తి బుధవారం ఇచ్చిన తీర్పులో 3 సంవత్సరాల శిక్షతోపాటు 5 వందల రూపాయల జరిమాన విధించినట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బబ్బురి హరినాథ్

నవతెలంగాణ-భువనగిరి





భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బబ్బూరి హరినాథ్ తన సమీప ప్రత్యర్థి గజ్జల రవీందర్‌పై గెలుపొందారు. గురువారం కోర్టు ఆవరణలో నిర్వహించిన ఎన్నికలలో ఎన్నికల ఫలితాలను ఎలక్షన్ అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా కల్వకుంట్ల జయ ప్రత్యర్థి డి జగన్మోహన్ రెడ్డిపై గెలుపొందారు. ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా కుక్క దూగ కృష్ణ సహాయ కార్యదర్శిగా మట్టా వెంకటేశ్వర్లు సంస్కృతిక కార్యదర్శిగా బొద్దు కిషన్ గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు.

అమూల్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రాన్ని చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్దు సునీత కుమార్తె అయినా చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణురాలు అయిన సందర్భంగా గురువారం పలువురు ఆమెను తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ భాగ్యలక్ష్మి దంపతులు అభినందించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎంబీబీఎస్ ఎంట్రన్స్ లో 600 అత్యుత్తమ ర్యాంకు వచ్చిన సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అమూల్యకు నగదు పురస్కారం అందజేసి శాలువాతో సత్కరించి అభినందించిన విషయాన్ని నమిల మహేందర్ గౌడ్ గుర్తుచేసి సంతోషపడ్డారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డిని అమూల్య కలిసి మిఠాయి అందజేసి మరోసారి ఆశీర్వాదం పొందారు. ఈ



కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం గౌరవాధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి బాలరాజు, ప్రెస్ ఫోటోగ్రాఫర్ శ్రీనివాసులు, శ్రీనివాసులు ఉన్నారు.

కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు 48వ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 48వ సర్వసభ్య సమావేశాన్ని గురువారం పురపాలక కేంద్రంలోనిఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి బ్యాంకు చైర్మెన్ కర్నాటి బాలసుబ్రమణ్యం సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ బ్యాంకు ఇప్పటికి 197.87 కోట్ల డిపాజిట్లు కలిగి ఉందని బ్యాంకు మంజూరు చేసిన రుణాలు 109,71కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. సీఈవో సీత వెంకటేశం మాట్లాడుతూ బ్యాంకు తొమ్మిది శాఖలను ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలను అందిస్తుందన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ ద్వారా చెక్కులను అందజేశారు, బత్తుల యాదయ్య కొండమడుగు శివ, మహేష్ బీమా మొత్తం లక్ష రూపాయలు చెక్కులను అందజేశారు, కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూర్య పల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలు వేణు, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, కవితలు పాల్గొన్నారు,

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

ఆస్తిపన్ను బకాయిలను వెంటనే చెల్లించాలి

మిర్యాలగూడ: ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని ఒక ప్రైవేట్ ఆసుపత్రి, ఒక స్కూల్ భవనాలను గురువారం మున్సిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ పర్యవేక్షణలో సీలు వేశారు. డోర్ నెంబర్ 20-189లో ఉన్న కిన్నెరా ఆసుపత్రి భవనం యజమాని ఎం.పాండురంగయ్య రూ.2,24,200లు బకాయి ఉన్నారు, వడ్డీ రాయితీ 90శాతం రూ.43,167లు పోను రూ.1,87,439లు చెల్లించాలని కోరగా చెల్లించక ఆసుపత్రి భవనాలకు చెల్లించక పోవడంతో భవనంకు సీలు వేశారు. అదేవిధంగా ఈదులగూడలోని అరుణోదయ పాఠశాల డోర్ నెంబర్ 30-309/1 బి. ఆశమ్మ చెల్లించాల్సిన మొత్తం ఆస్తిపన్ను రూ.5,22,410లు కాగా వడ్డీ మాఫీ రూ,2,28,957లు మిగిలిన రూ.2,93,453లు చెల్లించాలని నోటీసు పంపిన చెల్లించకపోవడంతో సీలు వేశామని కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్పి క్వార్టర్స్, కార్యాలయాల రూ.1,61,13,445లు బకాయిలు చెల్లించాలని నీటిపారుదల శాఖ ఈఈ లక్ష్మణ్ ను కలిసి కోరామని, ఉన్నత అధికారులకు నివేదించామని మంజూరు కాగానే చెల్లిస్తామని వారన్నారని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి, ఆర్ఐలు రవి, రాకేష్ లున్నారు.

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలఆకస్మిక సందర్శన

నవతెలంగాణ -మిర్యాలగూడ

కె యస్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా.జి యాదగిరి గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉచ్చత సర్వ శిక్ష అభియాన్ పథకం ద్వారా తెలంగాణ లో 16 కళాశాలలో కె యస్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒకటిగా నిలిచి ఈ ప్రాజెక్ట్ ను సాధించిందని కళాశాల అభివృద్ధికోసం కళాశాల అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. ప్రధానమంత్రి ఉచ్చత సర్వ శిక్ష అభియాన్ పథకం ను సాధించిన కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి తన అమూల్యమైన సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది రీజినల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి గారినీ పూలమాల ,శాలువాతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉచ్చత సర్వ శిక్ష అభియాన్ పథకం నోడల్ ఆఫీసర్ ఈ రామిరెడ్డి,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదింటి పెద్ద బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి

- నా చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతూనే ఉంటా
- బీఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



నవతెలంగాణ- నల్గొండ టౌన్

పేదింటి పెద్ద బిడ్డగా మీ సేవకునిగా వస్తున్నానని ప్రజలందరూ ఆశీర్వదించాలని బిఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కోరారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నల్లగొండకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని వీటి కాలనీ తమ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి ల తో కలిసి మీడియాతో మాట్లాడారు.నేను పుట్టిన ఈ గడ్డ అభివృద్ధి కోసం నా చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతూనే ఉంటానని అన్నారు.జిల్లాలో వేలాది ఎకరాలు ఎండిపోయి రైతన్నలు ఆగమైతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతుపై వర్షంలా వ్యవహరిస్తూ ఏసీ గదుల్లో కులుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేవలం 100 రోజుల్లోనే అత్యంత తీవ్రంగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఈ కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాన్ని నా 40ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు కూడా చూడలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంకె బిందల కోసమే వచ్చాడు తప్ప.. ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం ఏమాత్రం లేదన్నారు. పంటలు ఎండిపోయి రైతన్నలు హరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం కేసీఆర్‌ను తిట్టేందుకే తన సమయం కేటాయిస్తున్నారని చురకలు అంటించారు .ఓ రైతు బిడ్డగా రైతన్నలు పడే ఆవేదనను తనకు తెలుసని వారి సమస్యలపై పార్లమెంటులో పోరాడేందుకు నన్ను ఆశీర్వదించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ కెసిఆర్ 30 రోజుల పాటు సుదీర్ఘంగా ఆలోచించి కంచర్ల కృష్ణారెడ్డి ని ఎంపిక చేశారన్నారు.కంచర్ల కృష్ణారెడ్డి కృషి వల్లే గత ఉప ఎన్నికల్లో హుజుర్ నగర్, నాగార్జున సాగర్ అభ్యర్థుల గెలిచారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు ఎవరు లేకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి అభ్యర్థులను కొనుగోలు చేస్తుందని.. నోటుకు ఓటు దొరికిన దొంగకు ఇంతకన్నా పెద్ద ఆలోచనలు రావని ఎద్దేవా చేశారు.బీజేపీ గురించి మాట్లాడడమే శుద్ధ దండగన్నారు. బిజెపి కేవలం తన పెంపుడు కుక్కలైన ఈడీ , బోడీలతో బెదిరిస్తే భయపడమని హెచ్చరించారు.400 సీట్లు వస్తాయని.. బీజేపీ ప్రజలను మభ్యపెడుతుందే తప్ప గెలిచేది లేదు.. చచ్చేదీ లేదంటూ ఆయన అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఏం చేశారో చెప్పాలంటే 100 ఉన్నాయని.. మరి బీజేపీ ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్,కనగల్ ఎంపీపీ కరీం పాషా, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య,బకరం వెంకన్న, ముస్లిం జమాల్ ఖాద్రి, సయ్యద్ జాఫర్, జాఫర్ పటేల్ సింగిల్ విండో చైర్మన్ లు ఆలకుంట నాగరత్నం రాజు,దోటి శ్రీనివాస్.. నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు, బోనగిరి దేవేందర్,తిప్పర్తి కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య,దేపవెంకటరెడ్డిలు,నాయకులు... రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి,చింతల యాదగిరి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, మిరియాల స్వామి,విద్యార్థి నాయకుడు నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ హరిచందన

నవతెలంగాణ-నల్లగొండటౌన్

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.ఈ యసంగిలో 5 లక్షల మె. టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు.గురువారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరి కోతలు పూర్తయిన ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . వేసవిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఇబ్బందులు కలగకుండా , అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించామని, ముఖ్యంగా తాగునీరు, ఉండేందుకు నీడతో పాటు, ఆశ ,అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సైతం సిద్ధంగా ఉంచడమే కాకుండా ఇతర సదుపాయాలన్నింటిని కల్పించినట్లు వెల్లడించారు .అంతకుముందు జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వేసవిలో తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటల పై రైతులు దృష్టి సారించాలని, ఆరుతడి పంటలు వేసుకున్నట్లయితే ఎలాంటి నష్టం రాదని, అంతేకాకుండా దిగుబడి సైతం ఎక్కువగా వస్తుందని ,మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి సి ఓ ఆర్. కిరణ్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి శ్రీకాంత్, తహసిల్దారు శ్రీనివాస్ తో పాటు, ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి అనంత రెడ్డి పాల్గొన్నారు



ఎండినపంటకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారమివ్వాలి

నవతెలంగాణ - చండూరు

నీరు అందక ఎండిన పంట ప్రతి ఎకరానికి రూ.30 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కస్థాల గ్రామంలో ఆయన ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. అదే గ్రామంలో అంజిరెడ్డి అనే రైతు తనకున్న 4 ఎకరాల భూమిలో వరి పొలం సాగు చేయగా, నీరందక పంట ఎండిపోగా రైతులతో కలిసి పొలాన్ని సందర్శించి,పొలాలకు ట్యాంకర్లతో నీళ్లు అందిస్తున్న దృశ్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే అంచనా వేసి ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో 150 ఎకరాలకు పైగా వరి పంటలు ఎండిపోయాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ 2లక్షల రూపాయలు వెంటనే రుణమాఫీ చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కట్ట ఆంజనేయులు, చొప్పరి లింగస్వామి, శంకర్ పాల్గొన్నారు.

జిల్లాల తగ్గింపు నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలి

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ -తుంగతుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల తగ్గింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలను తగ్గిస్తే ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్న జిల్లాల ద్వారానే ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుందని, కార్యాలయాలు ప్రజల సమీపానికి వస్తాయని కేసీఆర్ 33 జిల్లాలను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాల ఏర్పాటు ద్వారానే పాలనాపరమైన ప్రయోజనాలు చాలా ఉన్నాయని తెలంగాణలో కొత్త జిల్లాల ద్వారా ప్రజలు ఎంతో లబ్ధి పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జిల్లాల తగ్గింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని ఎడల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో 1992 నుంచి 1997 వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన వారు అప్పటి ఉపాధ్యాయురాలను ఆహ్వానించి సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి అలుగుబెల్లి వెంకటరెడ్డి దండు నరసింహ, బండమీద లింగస్వామి,వడ్డే రాధిక చిక్కుల నాగలక్ష్మి సల్వాది రవి కుక్కల సైదులు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంతో పాటు కనగల్ మండలం ధర్వేశిపురంలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కనగల్ మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



వయో వృద్ధులు హోం ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలి

- పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాల ఏర్పాటు
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

లోక సభ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటు హక్కు ఉన్న వయో వృద్ధులందరూ హోం ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని, తక్కిన వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు.గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో ఓటరు అవగాహనా కార్యక్రమంలో భాగంగా వయో వృద్ధుల ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు నిండిన వారికి హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, లోక్ సభ ఎన్నికలలో దానిని 85 సంవత్సరాలకు పెంచినట్లు తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లందరు హెూం వోటింగ్ సౌకర్యం వినియోగించుకోవాలని, తక్కిన వయవృద్ధులందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని అన్నారు. ఇందుకుగాను పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ప్రత్యేకించి సహాయకులతో పాటు, వీల్ చైర్ , వైద్య సహాయం అవసరమైతే అందజేస్తామని స్పష్టం చేశారు. వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వేచి ఉండేందుకు గదులతో పాటు, టెంట్, ప్రాథమిక చికిత్స, అవసరమైన మందుల వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తామని, అందువల్ల ఓటు హక్కు కలిగిన వయవృద్ధులైన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి డి.సక్కుబాయి, వయోవృద్ధుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున, కార్యదర్శి గౌరై సుదర్శన్ రెడ్డి, మునగాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గొల్లగుడిసెలు గురువారం, చుక్కల భారతమ్మ గుండెపోటుతో మృతి చెందగా ఆ సమయంలో రోధిస్తున్న తన కోడలు మంగమ్మ కూడా మృతి చెందగా తీవ్ర విషాదం నెలకొన్న ఆ కుటుంబాన్ని, మంగమ్మ పిల్లలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పస్నూరు భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటేయాలి

- ఓటర్ల అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ బొమ్మర బోయిన కేశవులు, జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్, జలసాధన సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కకళాశాల ప్రిన్సిపాల్ గన్ శ్యామ్ సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు మహిళలు, విద్యార్థినులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. సీ- విజిల్ అప్ డౌన్ లోడ్ చేసుకుని అక్రమాలపై మనం ఉన్న చోటు నుంచే ఫిర్యాదులు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, దేవవాణి, యాదగిరి, రాజారాం, జ్యోతి, నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది. యాదగిరిరెడ్డి , మల్లేశం, వెంకటరెడ్డి, దుర్గ ప్రసాద్. వేణు, సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్ తుటిపల్లి అంజి. చింతపల్లి వెంకన్న, జె. హరిప్రసాద్. పి. శంకర్. రాంబాబు. అర్జున్ రాజేందర ప్రసాద్. సయ్యద్ అజమత్. స్కౌట్ నిర్వాహకులు నరహరి పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల దండు రాష్ట్ర అధ్యక్షులు హనుమంతు

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని అన్ని కులాల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా బేడ బుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దళితరత్న, కళా రత్న అవార్డుల గ్రహీత, తెలంగాణ బేడ బుడగ జంగం హక్కుల దండు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 57 ఉపకులాలతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ బేడ బుడగ జంగంకు ప్రత్యేక కార్పొరేషన్ ఉండాలని ఆయన కోరారు. ఇప్పుడిప్పుడే బుడగజంగాల్లో చైతన్యం పెరుగుతుందని బుడగజంగాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు టికెట్ ఇచ్చి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో అవకాశాలు కల్పించాలని, చట్టసభలు పంపాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు బుడగ జంగాలు కూడా పొందే విధంగా చూడాలని కోరారు. ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు మోతే వెంకటేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ ముగ్గు నరసింహ, యూత్ మండల అధ్యక్షులు మోతే యాదగిరి, మండల అధ్యక్షులు కళ్లెం యాదగిరి, చల్ల గంగరాజు, కళ్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారుల సాధికారతే సుస్థిర జీవనానికి మార్గం

- ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ -నార్కట్ పల్లి

వినియోగదారుల సాధికారతనే సుస్థిర జీవనానికి మార్గమని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఇంధన పదార్థాల అభివృద్ధి తీరుతెన్నులు అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్ కు ముఖ్య అతిథులుగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, వివిధ ఆచార్య వెంకటయ్య, ఆచార్య శ్రీరామ్ గోపాల్ నరహరిశెట్టి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఆచార్య ప్రసాద్, డా విష్ణు వర్ధన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి ఇంధన వనరులపై అధిక ఒత్తిడిని కలిగిస్తూ భవిష్యత్తు ఇంధన అవసరాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. వినియోగదారుల సాధికారత మాత్రమే సుస్థిరమైన జీవితానికి మార్గదర్శి కావాలన్నారు. ఇంధనరులోని పొదుపుగా వాడుకుంటూ సహజ వనరుల వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. ఆచార్య వెంకటయ్య కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారు మాట్లాడుతూ తక్కువ వినియోగం , రేడియేషన్ కలిగిన ఉపకరణాల తయారీకి ప్రయోగాల అవసరాన్ని తెలిపారు. ఆచార్య జి ప్రసాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు సుస్థిరమైన జీవనానికి పునరుత్పాదక ఇంధన వనరులపై పరిశోధనల అవసరాన్ని తెలిపారు. నానాటికి ఇందన వనరులపై పెరుగుతున్న ఒత్తిడి కాలుష్యానికి పర్యావరణ మార్పు పై తీవ్రమైన ప్రభావం తద్వారా మానవ జీవితాలు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాన్ని వివరించారు. ఆచార్య విష్ణువర్ధన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యూయల్ సెల్ పరిజ్ఞానంపై ప్రసంగించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ విశ్వవిద్యాలయం ద్వారా జరుగుతున్న పరిశోధనలను , రాబోవు రోజుల్లో ఉపాధి అవకాశాలు ఉన్న పరిశోధన రంగాలను విద్యార్థులకు వివరించారు. డా కొప్పుల సత్తిరెడ్డి కన్వీనర్ గా వ్యవహరించిన సెమినార్ కు, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి. డా ప్రేమ్సాగర్ , డా సిహెచ్ రమేష్, బిక్షమయ్య, వీరస్వామి, శాంత కుమారి, ఆది రెడ్డి , అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ- నల్గొండ టౌన్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ...నల్లగొండ మండలం కాకుల కొండారం గ్రామానికి చెందిన కుడుతల నరసింహ (42) నల్లగొండ మున్సిపాలిటీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి తాను డ్యూటీ ముగించుకొని తన భార్య చంద్రకాలను తన వాహనంపై ఎక్కించుకొని సొంత గ్రామానికి వెళుతున్నాడు. నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు రాఘవేంద్ర బీఈడీ కళాశాల సమీపంలో మునుగోడు నుండి అతివేగంగా వస్తున్న బైకు నరసింహ బైకును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కుడుతల నర్సింహ, అతని భార్య చంద్రకళ రోడ్డుపై పడిపోవడంతో నర్సింహ, భార్య చంద్రకళకు గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం నల్గొండలోని ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం నరసింహ మృతి చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | మార్చి 29. 2024 | www.navatelangana.com

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-వలిగొండ రూరల్



ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం, వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో శ్రీ భ్రమరాంబ కేతమ్మ సహిత మల్లికార్జున స్వామి మరియు ఎల్లమ్మ మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, ఆలయ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు బీర్ల ఐలయ్యకి భారీ గజమాల, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఆ తర్వాత బీర్ల ఐలయ్యని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీ

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవ తెలంగాణ-ఆలేరుటౌన్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రాంతీయ, ఇతర పార్టీల నాయకులను, రాజకీయంగా అణచివేసేందుకు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈడీ, ఈఐడీ, సీబీఐ ద్వారా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతతత్వ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ , పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలన్నారు. తమ అవసరాల నిమిత్తం వివిధ పార్టీల నాయకులను లొంగదీసుకునేందుకు బీజేపీ కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రభుత్వం దేశంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ, ప్రజారంజకమైన పాలన అందించి ఆదర్శంగా నిలిచిందని జాతీయ మీడియా సంస్థలు ఒకవైపు చెబుతుంటే , మరోవైపు పినరాయ్ విజయన్ కూతురు వీణ విజయన్ పైన, ఆమె ఐటి కంపెనీపై మనీ లాండరింగ్ కేసు పేరుతో ఈడీ దాడులకు పాల్పడిందని పేర్కొన్నారు. అక్కడి గవర్నర్‌చే నిత్యం ప్రభుత్వంపై అపవాదు మోపుతూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) దీనిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే ఊరుకోమన్నారు. జైలులో పెడితే సరికాదని, నియంతృత్వ చర్యలు దీర్ఘకాలికంగా చలామణి కావని బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారని చెప్పారు. చెంగిచెర్లలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ ఘర్షణ వాతావరణాన్ని క్రియేట్ చేస్తులబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. మత కలహాలు సృష్టించే విధానాన్ని ఎండగడతామని మాతోన్మాద చర్యలకు పాల్పడితే సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు. బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. విమర్శలు ప్రతి విమర్శలు సహజంగా ఉండాలన్నారు. బీజేపీని విమర్శించకుండా, కేవలం బీఆర్ఎస్ పై విమర్శలు సరికావని, కాంగ్రెస్ పార్టీ అకౌంట్లో 8600 కోట్లు ,బీజేపీ ప్రభుత్వం కొల్లగొట్టి అవినీతిని చట్టబద్ధత చేసిందన్నారు. కేజ్రీవాల్, సొరెన్, కవితల పై కేసులు తొ రాజకీయలబ్ది పొంది ఎందుకే బిజెపి చూస్తుందన్నారు. తెలంగాణ గడ్డపై బీజేపీ ఒక్క స్థానం రాదని పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో పేరుకుపోయిన ప్రజ సమస్యల పరిష్కారం కొరకు, ప్రజల మధ్య గత 35 ఏండ్ల నుండి పనిచేస్తున్న సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని ప్రజల తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టిపల్లి అనురాధ, దయ్యాల నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నరసింహులు, సీపీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, నాయకులు ఘనగాని మల్లేశం, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నా రాజేష్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు కే నాగరాజు ,గాడి పెల్లి ప్రశాంత్ ,కంతి విక్రం తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- మద్యం, డబ్బు, డ్రగ్స్, విలువైన అభరణాల సరఫరా అరికట్టాలి
- కలెక్టర్ దాసరి హరిచందన
- అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయ సమావేశం

నవతెలంగాణ-దామరచర్ల

లోకసభ ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర సరిహద్దుల గుండా మద్యం, డబ్బు,విలువైనఆభరణాలు ,మత్తుమందు వంటి వాటి సరఫరాను నిరోధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ దాసరి హరించదన అన్నారు. గురువారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వాడపల్లి వద్ద ఉన్న ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. రెవిన్యూ ,పోలీస్ ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు హాజరైన ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ, లోక సభ ఎన్నికలలో భాగంగా అంతర్రాష్ట్ర సరిహద్దులో నల్గొండ- పలనాడు జిల్లాల అంతర్ రాష్ట్ర సరిహద్దు లో 3 చెక్ పోస్ట్ లను ,నల్గొండ- సూర్యాపేట జిల్లాల సరిహద్దులో 7 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పది చెక్ పోస్ట్ లలో 7 శాఖల అధికారులతో నిరంతరం సీసీటీవీ కెమెరాలతో 24 గంటలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4.5 కోట్ల విలువచేసే నగదు, మద్యం, విలువైన ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి సరఫరా చేసే డబ్బు మద్యం వంటి వాటిని సమర్థవంతంగా స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలని,ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి మరిన్ని సీజర్లు పెరిగే అవకాశం ఉందన్నారు .చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, ముఖ్యంగా కెనాల్ పాయింట్లు, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంలో నిఘా ఎక్కువగా ఉంచాలన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల లో నిర్వహించినట్లుగానే లోక్సభ ఎన్నికలలో సైతం నల్గొండ ,సూర్యపేట, పలనాడు జిల్లాల యంత్రాంగం, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.సూర్యాపేట జిల్లాకు సంబంధించి అన్ని చెక్ పోస్ట్ లలో 8 మంది అధికారులు 24 గంటలు పర్యవేక్షణ చేసేలా ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పలనాడు జిల్లా కలెక్టర్ శివ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకుగాను అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల గుండా మద్యం, డబ్బు, విలువైన వస్తువులు సరఫరా కాకుండా సమన్వయంతో పనిచేసి అరికట్టాలని కోరారు. నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, పల్నాడు ఎస్పి రవిశంకర్ లు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులలో నగదు, మద్యం, మత్తు పదార్థాల వంటివి సరఫరా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మూడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎక్సైజ్ , ట్రాన్స్పోర్ట్ ,సివిల్ సప్లై, ఇతర శాఖల అధికారుల తో కలిసి వాడపల్లి వద్ద ఉన్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను తనిఖీ చేశారు. అంతేకాక అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,పల్నాడు, సూర్యాపేట జిల్లాల రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, ఎక్సైజ్, జీఎస్టి, ట్రాన్స్‌పోర్టు అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళ్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ఉపాధిహామీ కింద రూ. 11 కోట్లా 39 లక్షలు మంజూరు చేయించిసీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. ఆలేరు మండలంలో 15 కోట్లతో కొలనుపాక వయా జైన్ టెంపుల్ నుండి బచ్చన్నపేట డబుల్ లైన్ రోడ్డు పనులు ప్రారంభించామని, పట్టణంలోని 3.5 కోట్లతో కొలనుపాక రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పై ప్రత్యేక చొరవ తీసుకొని వేగవంతం చేశామని తెలిపారు. డిఎంఎఫ్ 2 ద్వారా రూ.2కోట్లా 36 లక్షలతో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అంగన్వాడీ కేంద్రాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఎస్‌డిఎఫ్ నిధుల కింద రూ.కోటీ80 లక్షలతో నియోజకవర్గంలోని గ్రామాలకు మంచినీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా కొత్త బోర్లు, మోటార్లు, మంచినీటి పైప్‌లైన్లు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. బొమ్మలరామారం మండలలో పెండింగ్‌లో ఉన్న జగదేవపూర్ పిడబ్ల్యు రోడ్డు చీకటిమామిడి వయా వడపర్తి ఆర్ అండ్ బి డబుల్ లైన్ రోడ్డును 18 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. తుర్కపల్లి మండలంలో ఎస్డీ ఎస్డీఎఫ్ నిధుల కింద 3 కోట్లతో జంగారెడ్డి కుంట తండా నుండి గుజ్జవానికుంట తండా,పొట్టి మరి తండా నుండి నాగాయపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మంజూరు చేయించి, పనులకు శంకుస్థాపన చేశామన్నారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ పనులు వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించినట్టు పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 10 కోట్ల నిధులతో చెక్ డ్యాంలు కట్టడానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన బాధితులకు 185 మందికి కొండ కింద షాపులు కట్టి వాటికి పట్టా సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రారంభించినట్టు పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలో 50 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు ప్రపోజల్స్ తయారు చేసి పంపడం జరిగిందని, అదేవిధంగా 120 కోట్లతో ఆర్‌అండ్ బి శాఖకు చెందిన రోడ్ల ప్రపోసల్స్ పంపామన్నారు. ఎస్టి, ఎస్‌డిఎఫ్ నిధుల కింద తుర్కపల్లి మండలంలో ధర్మారం టు బిలియా తండా వయా కాశర్ల గడ్డ తండా రోడ్డుని రెండున్నర కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. 100 రోజుల ప్రజా పాలనలో ఆలేరు నియోజకవర్గం లోని 112 గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడానని తెలిపారు.



పెండింగ్ పనుల్లో పురోగతి తీసుకురావాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

తహసిల్దారులు రెవిన్యూ అంశాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను 15 రోజుల్లో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె తహసిల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 -24 వానకాలం కష్టం మిల్లింగ్ రైసు (సి ఎం ఆర్) చెల్లింపు, యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లోక సభ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, పివో, ఏపీఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల పెయింటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆర్డీవోలు, తహసీల్దారులు పాల్గొన్నారు.

మండలంలో మెరిసిన మరో రెండు ఆణిముత్యాలు

- ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణులైన వందన, సౌమ్య

నవతెలంగాణ-రాజాపేట

మండలంలో మరో ఇద్దరు అమ్మాయిలు ఎంబీబీఎస్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గుడిశెల లక్ష్మణ్, అండాలు కూతురు అయిన గోడిశేలవందన ఎంబిబిఎస్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించగా తాను ఖమ్మంలోని మమత కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అదేవిధంగా గోధుమ కుంట గ్రామానికి చెందిన శీలం సౌమ్య కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యని అభ్యసించారు. వీరిద్దరిని రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అభినందించారు. మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మిగతా జర్నలిస్టులు పాల్గొన్నారు.

మోడీ అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది

- బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

దేశంలో ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దిమా వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. దేశంలో బీజేపీ గాలి వీస్తుందని, ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అందువల్ల తన గెలుపు తథ్యం అన్నారు.రాష్ట్ర ఏర్పడ్డాక అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ సమస్య తీర్చలేకపోయిందని అందువల్ల నేడు మనుగడలో లేకుండా పోయిందని విమర్శించారు.కాంగ్రెస్ ఇస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు గమనించాలని అన్నారు. జిల్లాలో వనరులను సద్వినియోగం చేసుకునే విధంగా పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామిక క్యారిడార్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్నికల ప్రచారం కోసం కార్యచరణ రూపొందించామని, జాతీయ, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ప్రచారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి ఎంపీపీ ఆశీర్వాదం

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ పొడుపుగంటి నాగమణి యోగేశ్వరరావు మను వడి డోలారోహణ కార్యక్రమానికి ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు హాజరై చిన్నారి ఆశీర్వదించారు.



కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ -నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నకిరేకల్ పట్టణంలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి బొడ్డు నాగరాజ్ తో పాటు నాయకులు, పాల్గొన్నారు.

సెలవు దినాల్లోనూ ఆస్తిపన్ను చెల్లించవచ్చు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ ప్రజలకు సంబంధించిన ఆస్తి పన్ను లేదా నల్లా బిల్లు లేదా వృత్తి వ్యాపారా లైసెన్సులకు సంబంధించిన బకాయిలను కార్యాలయం లేదా మీ వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు లేదా ఆన్ లైన్‌లో లేదా మీసేవ కేంద్రంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సెలవు దినం అయినప్పటికీ కార్యాలయం యందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారు.

సోషల్ మీడియా ప్రచారం పై నిఘా పెంచాలి

- మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం
- సోషల్ మీడియా ముందస్తు అనుమతులు తప్పని సరి
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బిఎస్‌లత తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ఇన్ స్టాగామ్, వాట్సప్, యూ ట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్ పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇం టర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరిం చారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడి యాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసు కుంటామని తెలిపారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఇ.ఓ అప్పారావు, డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి.ఈ మల్లేశం, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బందిపాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 6,7,8,9, తరగతులలో అందుబాటులో ఉన్న బ్యాక్‌లాగ్ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులను ఈనెల 30 వరకు పొడిగించినట్లు గురుకులాల విద్యా సంస్థ యాదాద్రి రీజియన్ సమన్వయ అధికారి ఎన్ రజిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 21న ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రాజపేట



మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు. సగం గ్రామాలలో తాగునీటి సమస్య నెలరోజుల ముందే ప్రారంభం కావడంతో ముందస్తుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 23 లక్షల రూపాయలు మంజూరు చేసి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. మండలంలోని కొత్తజాల, మల్ల గూడెం, పాముకుంట, పుట్టగూడెం, జాల, నరసాపురం, బొందుగుల, బసంతాపురం, చల్లూరు గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తగా ఎంపీఓ దినకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బి. వెంకటరమణ నివేదికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా ఆయా గ్రామాలకు నేటి సమస్య పరిష్కారం కోసం అవసరమయ్యే 23 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేశారు.మండలంలోని అన్ని గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని మండలంలోని అన్ని గ్రామాలకు 21 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా 117. 718 కిలోమీటర్లు పైప్ లైన్ వేసి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 23 గ్రామపంచాయతీలు ఉండగా పది రోజులకోసారి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేస్తున్నట్లు ఎంపీవో దినకర్ చెప్పారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం కోసం అవసరమైతే సమీప రైతుల వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ అనుమతి కూడా కోరనున్నట్లు దినకర్ చెప్పారు. ప్రస్తుతం 600 ఫీట్ల లోతులో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని సాగునీటికి ఒకింత సమస్య ఉన్నట్లు మండల ప్రజలు, రైతులు చెబుతున్నారు.